
ప్రజాశక్తి
గురువారం 2 మే 2024 1
అనంతపురం శ్రీ సత్యసాయి



ఎన్నికలు సమీస్తున్న కొద్ది ఉమ్మడి జిల్లాలో రాజకీయవేడి పెరుగుతోంది. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిల మధ్య పోరు తారా స్థాయికి చేరుతోంది. ఎన్నికల్లో గెలుపు కోసం రెండు వైపుల నుంచి గట్టిగా పోటీ ఉండటంతో నువ్వా...నేనా అన్నట్టుగా పరిస్థితులు మారుతున్నాయి. ఒకానొక సందర్భంలో ఇవి పరస్పరం దాడుల వరకు వెళ్తున్నాయి. దీంతో ఎన్నికల సమీపించే కొద్దీ రాజకీయ వేడి మరింత ఎక్కువ పరిస్థితులు కన్పిస్తున్నాయి.

పెరుగుతున్న పొలిటికల్ హీట్..!

- ◆ నేతల మధ్య మాటల యుద్ధం
- ◆ పలు ప్రాంతాల్లో భౌతిక దాడులు
- ◆ నిన్న రాప్తాడు... నేడు 'అనంత'లో..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే నామినేషన్లు పూర్తయ్యాయి. విత్‌డ్రాల అనంతరం అభ్యర్థులు ఖరారయ్యారు. అభ్యర్థులందరూ ప్రచారాలతో దూసుకుపోతున్నారు. ఎన్నికలకు ఇక 12 రోజులు మాత్రమే సమయం ఉంది.దీంతో అభ్యర్థులు ఎవరి స్థాయిలో వారు పోటీలు పడుతున్నారు. ఈ సమయంలో నేతల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఫ్యాక్షన్ ప్రభావమున్న నియోజకవర్గాలూ ఉన్నాయి. గత కొంత కాలంగా ఎక్కడ ఫ్యాక్షన్ ఘర్షణలు గొడవలు ఏవీ లేకుండా ప్రశాంత వాతవరణమే నెలకొంది. ఇప్పుడు ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా కావడంతో పోటీ తీవ్రంగా ఉంది. రాప్తాడు, తాడిపత్రి ధర్మవరం, ఉరవకొండ ఎప్పుడూ ఉద్రిక్తత నియోజకవర్గాలుగానే ఉంటూ వస్తున్నాయి. ఈసారి కూడా ఇక్కడా ఇదే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధానంగా రాప్తాడులో గత కొన్ని రోజులుగా ప్రధాన పార్టీల మధ్య పోరు తీవ్రంగా కన్పిస్తోంది. రామగిరి వైస్ ఎంపిపి పార్టీ మారే విషయంలో పరస్పరం వాదనలు సాగాయి. బెదిరించి పార్టీ మారే విధంగా చేసారంటూ టిడిపి నాయకులు ఆరోపించగా, స్వతహాగానే తిరిగి వైసిపిలో చేరినట్టు ఆయనతోనే వైఎస్ ఎంపిపి ప్రకటించారు. ఆ తరువాత ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో ఒక వ్యక్తి పార్టీ మారుతున్నారన్న అంశంపై వివాదం చోటు చేసుకుంది. తాజా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు రాజారెడ్డి ప్రత్యర్థులను బెదిరిస్తున్నారంటూ టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని కూడా ప్రకటించారు. అయితే అదంతా అవనవసరమైన రాద్ధాంతం అంటూ వైసిపి నాయకులు తిప్పికొడుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య ఉద్రిక్తత పరిస్థితులు రోజరోజుకు పెరుగుతున్నాయి. తాజాగా అనంతపురం అర్బన నియోజకవర్గంలోనూ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంటున్నాయి. అనంతపురం రూరల్ ఒక వైసిపి నాయకుడిపై దాడి జరిగింది. దీనికి మిగతా 3లో


అనంతపురం టివి టవర్ వద్ద జెండాను ఎగురవేస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

పోరాటమే నినాదం...!

- ◆ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు
- ◆ రెపరెపలాడిన అరుణపతాకం



సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని కార్మికులు నినదించారు. మేడే సందర్భంగా బుధవారం నాడు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని నినదించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కార్మికుల రక్షణ, ఉద్యోగ భద్రత, కనీస వేతనం తదితర వాటిపై ఆయా పార్టీలు స్పష్టమైన విధానాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వార్తలు 5, 8లో


హిందూపురంలో ర్యాలీ చేస్తున్న సిఐటియు నాయకులు

ఎన్నికల నిబంధనలు పాటించాలి

పరిశీలకులు అమిత్ కుమార్


మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు అమిత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎన్నికల నిబంధనల మేరకు ఆయా రాజకీయ పార్టీలు వ్యవహరించాలని హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ కుమార్ సూచించారు. బుధవారం నాడు కలెక్టరేట్‌లో హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల వ్యయ అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.40 లక్షలు మించి ఎన్నికల ఖర్చు చేయకూడదన్నారు. పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి నామినేషన్ వేసిన తేదీ నుంచి ఫలితాల ప్రకటన తేదీ వరకు ఎన్నికల ఖర్చులకు సంబంధించి ప్రత్యేక, సరైన ఖాతాలను నిర్వహించాలన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత జిల్లా ఎన్నికల అధికారికి ఖర్చు చేసిన వివరాలు సమర్పించాలన్నారు. లేకుంటే ఆర్‌పి చట్టం 1951లోని సెక్షన్ 10ఏ ప్రకారం ఎన్నికల కమిషన్ 3 సంవత్సరాల పాటు ఆ అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటిస్తుందని తెలియజేశారు. ప్రతి అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే సమయంలో రిటర్నింగ్ మిగతా 3లో

ఎన్నికల ఖర్చు వివరాల నమోదు తప్పనిసరి

అనంత ఎన్నికల వ్యయపరిశీలకులు విలాస్ వి.షిండే

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు ఎన్నికల వ్యయ వివరాల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించాల్సి ఉంటుందని అనంతపురం పార్లీమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నాడు అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థుల ఖర్చు వివరాలను తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల వ్యయ వివరాలను ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించుకోవాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థులు రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయడానికి వీల్లేదన్నారు. ఎన్నికల కమిషన్ ఆమోదించిన ధరల ప్రకారం ఖర్చులు చూపించాలని సూచించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ వరకు, మే 10వ తేదీలోపు మూడు రోజులు అనంతపురం పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు సదరు ఎన్నికల ఖర్చు వివరాలను పరిశీలన నిమిత్తం ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నా అక్కడికక్కడే నివత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎన్నికల వ్యయపరిశీలన నోడల్ అధికారి అరుణకుమారి, అభ్యర్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న విలాస్ వి.షిండే

బండారు శ్రావణిశ్రీ ఎన్నికల ప్రచారం



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-శింగనమల

మండల పరిధిలోని పలు గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని జూలాకాలువ, జలాలపురం, ఇరువెందుల, సలకంచెరువు, చీలేపల్లి, కల్లుమడి, ఏకులనాగేపల్లి, తరిమెల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అనంతరం టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, నాయకులు పిఎల్ ఈశ్వర్‌రెడ్డి, రామాంజనేయులు, గుత్తా ఆదినారాయణ, చితంబరి దొర, డేగల కృష్ణమూర్తి, చిదానందనాయుడు, మారుతీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే మైనార్టీల అభ్యున్నతి



విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం : సిఎం జగన్‌తోనే మైనార్టీల అభ్యున్నతి సాధ్యమని మేయర్ వసీం తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మైనారిటీలకు పెద్దపీట వేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యంగా మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే సీట్లు, నామినెటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. అలాగే మసీదుల్లో ఇమాములకు గౌరవవేతనం అందించారన్నారు. వైఎస్ హయాంలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తే జగన్ అదేతరహాలో పాలన సాగించారన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత పాల్గొన్నారు.

వృత్తిలో నిబద్ధత ముఖ్యం

అనంతపురం : వృత్తిలో అంకితభావం, నిజాయితీ, చిత్తశుద్ధితో పని చేస్తేనే తగిన గుర్తింపు ఉంటుందని నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ విశ్రాంత రీజినల్ మేనేజర్ ఎన్.ఎల్.వెంకటరావు అన్నారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ అనంతపురంలో సీనియర్ డివిజనల్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన ఓబుళపతి దంపతులను బుధవారం స్థానిక జిఆర్.ఫంక్షన్ హాల్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబుళపతి వివిధ హోదాల్లో ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, చేతన్ ఆనంద్, నారాయణ, పండరనాథ్‌నాయక్, డాక్టర్ నానీల నాగేంద్ర, విశ్రాంత ఉపాధ్యాయుడు రామకృష్ణ, సుధాకర్, శాంతమ్మ, సునీత, నాగరాజు, పార్వతీదేవి, స్వరూపారాణి, క్రియేటర్ కృష్ణ, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

అనంతపురం : కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అనంతపురం పిఎస్‌ఎపియుఎస్ ఛైర్మన్ శ్రీనివాసరావు సూచించారు. మేడేను పురస్కరించుకుని బుధవారం అనంతపురం ఆర్టీసీ డిపోలో జిల్లా లోక్ అదాలత్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు చట్టాలపై అవగాహన ఉండటం వల్ల వారి హక్కులను కాపాడుకునే వీలు ఉంటుందన్నారు. అంతేగాకుండా అవసరమైన న్యాయసేవను ఎలా పొందాలపై విషయాలు కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సెల్ చీఫ్ ఇటికే నల్లప్ప, జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ శివప్రసాద్ యాదవ్, డిప్యూటీ సిటిఎం పి.రమేష్ బాబు, పర్సనల్ ఆఫీసర్ ఎస్.చెంద్రాయుడు, డిపో మేనేజర్ పి.నాగభూపాల్, తదితరులు పాల్గొన్నారు.

15 మంది వాలంటీర్ల రాజీనామా

పుట్లూరు : మండల కేంద్రంలోని 15 మంది వాలంటీర్లు బుధవారం రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ దస్తగిరి తెలిపారు. పుట్లూరులో 21 మంది వాలంటీర్లు ఉండగా 15 మంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

సమస్యలు సృష్టిస్తే చర్యలు : ఎస్ఐ



రౌడీషీటర్లతో మాట్లాడుతున్న ఎస్ఐ శరత్‌చంద్ర

పెద్దపప్పూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన జీవనం సాగించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎస్ఐ శరత్‌చంద్ర హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు సృష్టించకుండా ప్రశాంతమైన జీవనం సాగించాలన్నారు. ముఖ్యంగా రౌడీషీటర్లు సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గొడవలకు దిగుతే మీతోపాటు మీ పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

స్థానిక రైల్వే డీజిల్ లోకో షెడ్‌లో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీ విరామ సమయంలో రైల్వే కార్మికులతో కలిసి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాగా మండలంలోని ఎంగిలిబండ గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. వారికి వెంకటరామిరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్ యాదవ్,ఎస్. రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లచ్చానుపల్లి, మామిడి గ్రామాల్లో వైవిఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచి ఎం.గోపాల్, ఎంపిటిసీ లాలెప్ప, నాయకులు రామిరెడ్డి, లింగన్న, ఎం. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండలంలోని కట్టకిందపల్లి గ్రామంలో వైసిపి నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం జగన్‌ను మరోసారి సిఎంను చేసుకుందామన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం పాటుపడుతున్న వై.వెంకట్రామిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా, ఎంపీగా శంకరనారాయణను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాగా వైసిపి సీనియర్ నాయకులు పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక 9, 18వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వెంకటరామిరెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పామిడి సూరి, మీసాల రామచంద్ర, గొర్ల సుంకన్న, బాషా, పెద్దకాలువ వినోద్, వీరాంజి, ఈశ్వరయ్య, రామాంజి, రమణ, బట్టి శీన, నాగరాజు, బెస్త వెంకటరాముడు, ఓబుళపతి, సుధాకర్, రంగనాయకులు, ధన, ఓబుళపతి, మహేష్, శశికళ, భూలక్ష్మి, భవిత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న
ఎన్నికల నోడల్ అధికారి జీవీ. రాజ్ కుమార్

ఇంటి వద్దే వృద్ధులకు ఓటుహక్కు

గుత్తి : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 80 ఏళ్ల దాటిన వారు ఇంటి నుంచే ఓటుహక్కును వినియోగించుకోవచ్చని ఎన్నికల నోడల్ అధికారి జివి.రాజ్‌కుమార్ తెలిపారు. బధవారం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో 'ఓటు విలువ తెలుసుకో.. భవిష్యత్తును కాపాడుకో' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు చాలా విలువైందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యు ఎఇఇ పిఎం.మంజునాథ్, ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా అధ్యక్షులు కె.అబూబకర్, ఉపాధ్యక్షురాలు స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జెన్నే కుళ్లాయిబాబు, కోశాధికారి ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

వజ్రకరూరు : జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండలోని ఫైర్‌స్టేషన్ ఎదురుగా జైకిసాన్ ఆగ్రో ట్రేడర్స్ సంస్థ ముందు బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్ గురూజీతో కలిసి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి రజని, ఓబులేసు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా జోనల్ సభ్యులు గణేష్‌బాబు, గోపాలకృష్ణ, మినరల్ వాటర్ యజమాని నాగమల్లి గోపాల్, నాగమల్లి రాధమ్మ, ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి మనస్వి, లావణ్య, సుందరీష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

నార్పల : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధ్యక్షులు నాగేశ్వరరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు తప్పక హాజరు కావాలని కోరారు.

జగనన్న హామీలకు తిరుగుండదు..

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు



వృద్ధులకు కరపత్రాలు అందజేస్తున్న ఎం.వీరాంజనేయులు

ప్రజాశక్తి-పుట్లూరు

జగనన్న మాట ఇచ్చారంటే ఎంత కష్టమొచ్చినా అమలు చేసి తీరుతారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. బుధవారం యల్లనూరు మండలం శింగవరం, ఎస్.కొత్తపల్లి, గొడ్డుమర్రి, చింతకాయమంద, కొడవడ్లపల్లి, ఆరవేడు, బుక్కాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కొనసాగాలంటే జగనన్న మళ్లీ సిఎం కావాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు గుప్పిస్తున్నారన్నారు. వాటిని నమ్మకుండా సంక్షేమాన్ని కొనసాగించేందుకు వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే క్రైస్తవుల మద్దతు

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాన్



విలేకరులతో మాట్లాడుతున్న పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

మత సామరస్యం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకే క్రైస్తవుల మద్దతు ఉంటుందని ఉరవకొండ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు జాన్ తెలిపారు. బుధవారం ఉరవకొండలోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైస్తవులపై అరాచకాలు పెరుగుతున్నా ఎవరూ స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇలాంటి రోజుల్లో క్రైస్తవ పక్షాన గళమెత్తిన ఏకైక నాయకురాలు పిసిసి అధ్యక్షురాఉల షర్మిలమ్మ అంటూ కొనియాడారు. ఈ పరిస్థితుల్లో క్రైస్తవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్‌తోపాటు షర్మిల్మకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రాజు, శ్యామ్ సుందర్, డేవిడ్ రాజు, ఐజక్, ఇశ్రాయేల్, షాలేం, డెమోక్రసీ ఆఫ్ క్రిస్టియన్ మూమెంట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రి వద్ద అన్నదానం



అన్నదానం చేస్తున్న రాజేశ్వరి అభిమానులు

అనంతపురం : ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త నల్లాని రాజేశ్వరి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బుధవారం స్థానిక పెద్దాసుపత్రి వద్ద ఆమె అభిమానులు అన్నదానం చేశారు. ముందుగా కేక్ కోసం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్రాంత ప్రిన్సిపాల్ పతికి రమేష్‌నారాయణ, విద్యావేత్త గొర్తి వెంకటస్వామి, సాయి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు విజయసాయి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

సుపరిపాలన వైసిపితోనే సాధ్యం

ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి

ప్రజాశక్తి-విడపనకల్లు

గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ సుపరిపాలన అందించిన వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందామని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గడేకల్, హావలిగి గ్రామాల్లో వైసిపి ఉరవకొండ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. మాయ మాటలతో కూటమిగా ఏర్పడిన టిడిపికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ ప్రచారంలో వైసీపీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, సర్పంచులు సుశీల ఉమాశంకర్, గీతమ్మ ఎంపీటీసీలు ఓబులేష్, రాజశేఖర్ రాధమ్మ వైసిపి మండల ఉపాధ్యక్షురాలు మహేశ్వరి, రఘురాములు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఆలం వెంకట నరసానాయుడు

ప్రజాశక్తి-అనంతపురం

మండల కేంద్రంలోని సత్యసాయి కాలనీలో బుధవారం నాడు టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులుగా శింగనమల నుంచి బండారు శ్రావణిశ్రీ, అనంతపురం పార్లమెంట్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నరసానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నాశనం అయ్యిందన్నారు. ఇలాంటి పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ సుధాకర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు పీరా, ఆకుల బాబు, ప్రతాప్ చౌదరి, పిఎల్.లక్ష్మీనారాయణ, తెలుగు యువత చంద్రబాబు, జాఫర్ వలి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

పెరుగుతున్న పొలిటికల్ హీట్..!

టిడిపి నాయకులే కారణమంటూ ఆరోపణలొచ్చాయి. వైసిపి నుంచి టిడిపిలో చేరిన జయరాం నాయుడు గ్రూపు దాడికి కారణమని వైసిపి ఆరోపిస్తోంది. ఈ మేరకు దీనిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జయరాం నాయుడును అరెస్టు చేశారు. దీనికి ప్రతిగా టిడిపి నాయకులు బుధవారం ఉదయం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ ముందు ధర్నా చేపట్టింది. దీంతో నగరంలోనూ ఎప్పుడూలేనంతగా రాజకీయ పరిస్థితులు వేడెక్కాయి. ఇతర ప్రాంతాల్లోనూ పరిస్థితులు గుంభనగంనే ఉన్నాయి. ప్రధానంగా తాడిపత్రి, ఉరవకొండ తదితర నియోజకవర్గాల్లోనే నేతల మధ్య మాటల యుద్ధం జోరుగానే సాగుతోంది. సవాల్, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. ఉరవకొండలో బ్రిడ్జి నిర్మాణం విషయంలో సవాళ్లు , ప్రతిసవాళ్లు జరిగాయి. ఇలా ఎన్నికల సమయం ఆసన్నమవుతున్నది కొద్ది రాజకీయాలు వాడీవేడిగా మారుతున్నాయి. రానున్న రోజుల్లో ఇవి ఏ స్థాయికి వెళ్తాయో వేచి చూడాల్సి ఉంది.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

అధికారి తనకు ఇచ్చిన రిజిస్టర్‌లో ఎన్నికల ఖర్చులకు సంబంధించి రోజు వారి ఖాతాను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నిర్ధేశించిన వ్యయానికి ఎక్కువ ఖర్చు చేస్తే తప్పకుండా ఆ వివరాలు వివరించాలన్నారు. ఈనెల 6, 10వ తేదీల్లో అభ్యర్థులు ఖర్చు చేసిన వివరాలను సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-విడపనకల్లు

ఉరవకొండ నియోజకవర్గంలో వైసిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. వజ్రకరూరు, కూడేరు మండలాలకు చెందిన 50 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఉరవకొండలోని వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వజ్రకరూరుకు చెందిన భూమన్న, చాంద్‌బాషా, భాస్కర్, మహమ్మద్ రఫీ, దేవేంద్ర, చిన్న, రామలింగ, లాలెప్పా, లాలూస్వామి, మునిస్వామి, ఓబులేసు, కాశీం,



వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

తదితరులు తెలియజేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విశ్వేశ్వరరెడ్డి గెలుపునకు వచ్చే ఎన్నికల్లో తాము కృషి చేస్తామన్నారు. వీరితో పాటు ఇటీవలే టీడీపీలో చేరిన తట్రకల్లుకు చెందిన వైసిపి నాయకులు మంజునాథ్, విరుపాక్షి, నాగరాజు, ధనుంజయ తదితరులు మళ్లీ విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామానికి చెందిన హరిజన వన్నూరుస్వామి వైసిపిలో తీర్థం పుచ్చుకున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-అనంతపురం

సాధారణ ఎన్నికలు- 2024 కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అన్ని కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని పాత ఊర్లో ఉన్న నెం.1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సాధారణ ఎన్నికలు-2024 కోసం ఏర్పాటు చేసిన 236, 237, 237ఏ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటు వేసేందుకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహశీల్దార్ శివరామిరెడ్డి, హెచ్ఎం ఎస్ఎండి గౌస్ పాల్గొన్నారు.

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.87/2023

Between :

The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road, Ananthapuram Town- 515001. (A.P)

...Applicant

And

1) Sri. B.Nagaratnamma
2) Sri. B.Adinarayana

...Respondents

Notice to Respondent No.1 & 2

R.1:B.Nagaratnamma W/o B.Adinarayana, aged 47 yrs, Tailaring, D.No.1-648, Rudrampeta, Ananthapuramu town -515001. Mobile:9550097445.

R.2:B.Adinarayana S/o B.Peddanna, aged 54 yrs, D.No.1-648, Rudrampeta, Ananthapuramu town-515001.

పై నెంబరు కేసులో 1 మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం మరియు సమాధానం తెలియజేయుటకు 22/05/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా అక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **M.VEERANJANEYULU, S/O M.VENKATAPPA**
C.Bandameedapalli Village, Singanamala Mandal,
Ananthapuramu District.

Name of Political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY.(YSRCP)**

Name of Election : **To the Legislative Assembly of Andhra Pradesh State-2024**

Name of constituency : **152-Singanamala Assembly Constituency.**

I, **M.VEERANJANEYULU** (name of candidate), A candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S. No.	(A) Pending criminal cases			(B)Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and Status of Case	Section(s) of Acts concerned and brief description of offences(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
	CC. No. 1702/2022 Judicial special Mobile Court Anantapuram	FIR No 67/2021 Bukkaraya samudram UPS. Appearance, charges not framed	Section 406 deals with criminal Breach of trust Section 420 deals with cheating and dishonestly including delivery of property. R/w Section 34 deals with common intention	NOT APPLICABLE	NOT APPLICABLE

* In the case of election to council of states or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note : (i) Details should be given separately for each case in separate rows.

(ii) The matter in newspapers should be in font size of at least 12.

sd/- M.VEERANJANEYULU



ప్రచారంలో పాల్గొన్న ఎంపి అభ్యర్థి మల్లికార్జున, నాయకులు

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

అనంత ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అనంతపురం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లికార్జున, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శైలజనాథ్ తెలియజేశారు. బుధవారం నాడు బుక్కరాయసముద్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభోవం రాబోతుందన్నారు. కాంగ్రెస్ గెలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలోలి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, సిపిఎం నాయకులు నల్లప్ప, సిపిఐ నాయకులు నారాయణ స్వామి, పార్లమెంట్ అభ్యర్థి వజ్జాల మల్లికార్జున సతీమణి హేమలత, కుమారుడు పథ్వి, కోడలు భావన తదితరులు పాల్గొన్నారు.

వర్షా ఆసుపత్రి ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్యశిబిరం

అనంతపురం : అనంతపురం సాయి నగర్‌లోని వర్ష హాస్పిటల్ పదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి ఎండి డాక్టర్ వర్షా తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లా ప్రజలకు మరింత వైద్యం, ఆరోగ్యం అందించే దిశగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. వైద్యులు, డయాగ్నోస్టిక్స్, ఇతర వైద్య సిబ్బంది అందరూ భవిష్యత్తులో కూడా ఉత్తమంగా సేవలందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 10వ వార్షికోత్సవం సందర్భంగా పలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టిడిపి హయాంలోనే ముస్లిములకు పెద్దపీట

ముస్లిం మైనార్టీల రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్

ప్రజాశక్తి-గుత్తి

టిడిపి హయాంలో అప్పటి సిఎం నారా చంద్రబాబునాయుడు ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేశారని ముస్లిం మైనార్టీల రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ముస్లిం మైనార్టీల సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే సీఎం జగన్, వైసీపీ నాయకులు టిడిపిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. నారా చంద్రబాబు మౌజాన్లు, ఇమాములను గుర్తించి వేతనాలు ఇచ్చారని గుర్తు చేశారు. రూ. కోట్లు వెచ్చించి మసీదుల అభివద్ధితో పాటు ఉర్దూ యూనివర్సిటీలు, కళాశాలలు నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, సర్పంచి పి.భరత్‌కుమార్, నాయకులు దిల్కాశీనా, పి.నారాయణస్వామి, ఎంకె.చౌదరి, ఎన్.కేశవ నాయుడు, పి.శ్రీకాంత్ చౌదరి, ఎస్ఎం.బాషా, మహమ్మద్ అలీ, న్యాయవాది సోము, తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం నాయకులు

అనంత విద్యావనంలో కలికితురాయి “కాగ్నిజెంట్”

నీట్, జెఈఈ మెయిన్స్ లక్ష్యంగా శిక్షణ

కాగ్నిజెంట్ ఫౌండర్ ఎస్‌వి.రత్నాకర్‌ప్రసాద్, కో ఫౌండర్ జె.సాల్మన్‌రాజ్



ప్రజాశక్తి - అనంతపురం




ఎస్‌వి.రత్నాకర్‌ప్రసాద్



జె.సాల్మన్‌రాజ్

“కాగ్నిజెంట్” ఇంటిగ్రేటెడ్ విత్ కాగ్నిజెంట్ జూనియర్ కాలేజ్ అనంత విద్యాకుసుమంగా నిలుస్తోందని కాగ్నిజెంట్ ఫౌండర్ ఎస్‌వి.రత్నాకర్ ప్రసాద్, కో ఫౌండర్ జె.సాల్మన్‌రాజ్ తెలిపారు. వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు వంటి నగరాలకు విద్యార్థులు వెళ్లకుండా అనంతపురంలోనే జెఈఈ మెయిన్స్, నీట్‌లో అత్యుత్తమ స్థాయి ర్యాంకులను అందించుటకు తాము ముందుకు వచ్చినట్లు తెలిపారు. నీట్ ర్యాంకర్ల తయారీలో నిష్ణాతులైన అధ్యాపక సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ విత్ కాగ్నిజెంట్ జూనియర్ కాలేజీలో ఏసీ రెసిడెన్సియల్, డే క్యాంపస్ తరుగతులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అపార అనుభవం ఉన్న అధ్యాపక సిబ్బందిచే బ్రిడ్జి కోర్సు, ఇంటర్– జెఈఈ. ఇంటర్ – నీట్, నీట్ షాట్, లాంగ్ టర్మ్‌కు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అత్యంత నైపుణ్యం కలిగిన ఐఐటియన్లు, ఎన్ఐటియన్లు అధ్యాపకులుగా ఉన్నారని తెలియజేశారు. అత్యాధునికమైన స్టడీ మెటీరియల్, డైలీ టెస్టులు, అనాలసిస్‌లు “కాగ్నిజెంట్” ప్రత్యేకతలన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా డిసెంబర్, జనవరిలో ప్రతి ఆదివారం క్యాట్ - 24 నిర్వహించటంతో పాటు ఫిబ్రవరి నుంచి ప్రతి రోజు క్యాట్ - 24 నిర్వహణ పూర్తి ఉచితంగా అందిస్తుట్లు తెలిపారు. ఒత్తిడిని జయించటానికి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపటానికి ప్రముఖ వైద్యులు, సైకాలజిస్టులు, వ్యక్తిత్వపు వికాస నిపుణులచే ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 2024 ఇంటర్ ఫలితాల్లో “కాగ్నిజెంట్” కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మొదటి బ్యాచ్‌లోనే రాష్ట్రం, జిల్లా స్థాయిలో సతా చాటారన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో కళాశాలకు చెందిన యశిత 470 మార్కులకు గాను 465, మేఘనాథరెడ్డి 463, అభిషేక్ 462, సాహితి 461 మార్కులను సాధించారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను నరసింహనాయుడు 433, హేమంత్ కుమార్ 429, అయాన్ ఖాన్ 427, కవి తేజ 427 మార్కులను సాధించి ప్రతిభ కనపరిచారన్నారు.





అనంతలో ఎఫ్‌కె యూరోపియన్ ఎగ్జిబిషన్ సందడి

ప్రజాశక్తి అనంతపురం

అనంతపురం రుద్రంపేటలోని ఎఫ్‌కె యూరోపియన్ ఎగ్జిబిషన్ సందడి చేస్తోంది. వేసవి సెలవులు కావడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఎగ్జిబిషన్ సంతోషాన్ని పంచుతోంది. ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఫక్రుద్దీన్ ప్రజాశక్తితో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మొట్టమొదటిసారిగా యూరోపియన్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. యూరోప్ సిటీని కళ్ల ముందు కనిపించేలా ఆకృతులు తయారు చేశామన్నారు. యూరోప్ సిటీ, లండన్ బకింగమ్ ప్యాలెస్, క్విన్ ఎలిజిబెత్ రాణి ప్యాలెస్, లండన్ క్లాక్ టవర్, ఫ్రాన్స్ సిటీ, యూరప్ ప్యాలెస్ వంటి సెట్టింగ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితో పాటు జైయింట్ వీల్ కొలంబో టాయ్ ట్రైన్, బెలూన్ గేమ్, పిల్లల కోసం ప్రత్యేకమైన ఐటమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళ కోసం గర్ సంసార్ తక్కువ ధరలో నాణ్యమైన దుస్తులు, ఇంటికి కావాల్సిన వస్తువులు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. వివిధ రకాల వినోదభరితమైన ఆటలనూ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఎగ్జిబిషన్‌ను సందర్శించి అక్కడి విశేషాలను వీక్షించాలని తెలియజేశారు.





మాట్లాడుతున్న శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్

ముస్లిముల రిజర్వేషన్లు, రక్షణకు మాది హామీ..!

శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముస్లిముల రిజర్వేషన్లు, వారి రక్షణకు తెలుగుదేశం పార్టీ పూర్తిగా బాధ్యతగా ఉంటుందని శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, అనంతపురం అర్బన్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని అనంత కన్వెన్షన్ హాల్లో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఇతర ముస్లిం మైనార్టీ పెద్ద పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు తరలివచ్చారు. తామంతా దగ్గుపాటి ప్రసాద్ గెలుపు కోసం పని చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం పనిచేస్తుందన్నారు. వారి కోసం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందన్నారు. వారి సంక్షేమానికి కూడా పథకాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనార్టీలకు అదనంగా వచ్చిన ప్రయోజనం లేకపోగా వారికున్న పథకాలను ఎత్తివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని ఒక దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముస్లిమలు ఇళ్ల స్థలాల కోసం 20 ఎకరాలు కేటాయిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీల కోసం 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్లకు భంగం కలిగితే ముందు వారి పక్షాన పోరాడేది తానే అన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారని నమ్మి వారు ఉచ్చులో పడవద్దన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో టిడిపి మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ మోద్దీన్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైపుద్దీన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్‌బాషా, మాజీ జెడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, ఫిరోజ్, ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వినోద్ కుమార్

ప్రజాశక్తి-ఆత్మకూరు, బెలుగుప్ప



ఆత్మకూరు జడ్పీ హైస్కూల్‌లో ఓటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥ వి.వినోద్ కుమార్ ఓటర్లకు సూచించారు. బుధవారం ఆయన ఆత్మకూరు, బెళుగుప్ప, రాప్తాడు మండలా ల్లోని పలు గ్రామాల్లో పర్యటించి ఓటర్లతో మాట్లాడారు. సాధారణ ఎన్నికలు–2024లో పోలింగ్ రోజు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ఓటర్లకు ఓటుహక్కు ఏ పోలింగ్ కేంద్రంలో ఉంది అనేది బిఎల్ఓలు తెలియజెప్పాలన్నారు. ఆయా గ్రామాల్లో 100 శాతం ఓటు హక్కు నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటర్లు వారి కుటుంబ సభ్యులు, వారికి తెలిసినవారు కూడా ఓటు వేసేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఏమైనా ఇబ్బంది వస్తే సంబంధిత తహశీల్దార్, రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులకు తెలియజేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, రిటర్నింగ్ అధికారి వసంతబాబు, డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్, బిఎల్ఓలు పాల్గొన్నారు.



అనంతపురంలో జెండా ఎగురవేస్తున్న సిపిఎం నాయకులు

హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గం

మేడే దినోత్సవంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



జెండా ఎగురవేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

కార్మికులు, శ్రామికుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలను కదిలించేందుకు ఐక్య పోరాటాలే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అన్నారు. బుధవారం సిపిఎం నగర 1వ కమిటి ఆద్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సిపిఎం జెండాను ఎగుర వేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ ఎందరో కార్మికులు, మహనీయుల పోరాటాలు, ప్రాణత్యాగం వల్ల కార్మికుల సంక్షేమాభివృద్ధికి హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు, కర్షకుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు. వెట్టి చాకిరి, శ్రమ దోపిడిని పునరావృతం చేసేలా కార్మిక చట్టాలను సవరించి 4 కోడ్‌లుగా తీసుకొచ్చిందన్నారు. కార్మికుల హక్కుల పూర్తిగా హరింపబడతాయని తెలిపారు. కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి 44 కార్మిక చట్టాలు అమలయ్యేలా సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పలు కాలనీల్లో మేడే వేడుకలు

సిపిఎం నగర 1 కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కాలనీల్లో సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. రంగస్వామి నగర్, పెద్ద ముత్యాలమ్మ కాలనీ, టిటిడి కళ్యాణమండపం, నీలిమా ట్యాకీస్, అరుణోదయ కాలనీ, ఇందిరా నగర్, హెచ్ఎల్‌సి కెనాల్ స్థూపం, శ్రీశ్రీ నగర్, మహదేవ నగర్, గణేనాయక్ కాలనీ, లీలా సుందయ్య కాలనీ, మల్లు స్వరాజ్యం కాలనీ, పాతూరు, మహాత్మాగాంధీ కాలనీ, ఆటో నగర్, ప్రజా చైతన్య కాలనీలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర 1వ కమిటి కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు ప్రకాష్, మసూద్, సావిత్రి, రమీజాబి, ముస్కిన్, వెంకటనారాయణ, వలి, బాబు, బాలక్రిష్ణ, రాజు, గఫూర్, ప్రసాద్, జీవా, వెంకటేష్, డేవిడ్, ఎస్‌కె.మహమ్మద్, పాల రాము, మహేష్, రాముడు, శంషాద్, వన్నూర్‌బీ, సావిత్ర, జైతుంబి, భూవమ్మ, మాబున్ని, లాలెమ్మ, ఉషా తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నగర న్యూ కమిటీ ఆధ్వర్యంలో

సిపిఎం నగర 2వ కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజాశక్తి నగర్ కాలనీ, అభ్యుదయ కాలనీ, టీవీ టవర్ వెనకవైపు కొత్త కాలనీ నందు మేడే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర న్యూ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు ముఖ్య అతిథిగా హాజరై సిపిఎం జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శంకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మన్నిల రామాంజనేయులు, సిపిఎం రాప్తాడు మండల కార్యదర్శి పోతులయ్య, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు, ముత్తుజ, గోపాల్, ఇర్ఫాన్, ఏటీఎం నాగరాజు, కమిటీ సభ్యులు ఓబులేసు లక్ష్మీనారాయణ, మనోహర్, సురేంద్ర, రామాంజినమ్మ, ప్రజాశక్తి నగర్ కాలనీ కార్యదర్శి శ్రీనివాసులు, పెరుగు గోపాల్, అల్లా భకాష్, నరేంద్ర, ఖాదర్, గౌస్, వార్డు నెంబర్ ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు పాతూరు హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో

సిఐటియు పాతూరు తాడిపత్రి బస్టాండ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా 185 కేజీల బరువు గల ఇసుక మూట పందెం నిర్వహించారు. ఈ పోటీ 20 మంది హమాలీలు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. మొదటి విజేత చిరంజీవికి రూ.5 వేల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి రమేష్‌కు రూ.4 వేలు, తృతీయ బహుమతి నారాయణస్వామి రూ.3 వేలు, నాల్గవ విజేత రామాంజనేయులుకు రూ.2 వేలు నగదు, ఐదో విజేత తిరుపాల్‌కు రూ.వెయ్యి అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కమిటి కార్యదర్శి వెంకటనారాయణ, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాబు, కుమార్ నారాయణస్వామి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ : మండల పరిధిలోని గన్నెవారిపల్లి, సజ్జలదిన్నె, రైస్ గోడౌన్ ప్రాంతాల్లో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గన్నెవారిపల్లి పంచాయతీలోని ఎంఇఒ కార్యాలయం వద్ద కార్మికులు జెండాను కార్మికులు ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఆనాడు అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికవర్గం 8 గంటల పని దినాలు, శ్రమకు తగ్గ వేతనం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కొరకు ఉద్యమాలు చేపడితే ఆ దేశ పాలకులు తన సైన్యంతో కార్మికులపై కాల్పులు జరిపారన్నారు. దీంతో అనేకమంది కార్మికులు అమరులయ్యారన్నారు. అమరులకు గుర్తుగానే కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటామని వివరించారు. కాగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరణ చేయడం తగదన్నారు. కార్మిక చట్టాల రక్షణకు కార్మికవర్గం ఐకమత్యంతో కలిసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, అంజి, హనుమంతురెడ్డి, కవిత, పంచాయతీ కార్మికులు రామకృష్ణ, సంధ్యాబాయి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : కార్మికుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేద్దామని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కె.నరసయ్య జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు దాసరి శ్రీనివాసులు, కసాపురం రమేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యతను పెంపొందించేందుకు, కార్మిక హక్కులను కాపాడుకునేందుకు, శ్రమ దోపిడీని నిర్మూలించి సమసమాజాన్ని స్థాపించుకునేందుకు ప్రతినపూనే రోజే మే డే దినోత్సవం అన్నారు. అదేవిధంగా ఎఐటియుసి పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సురేష్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు జగదీష్, రంగనాయకులు, ఏసు, దాసు, ప్రేమ్‌కుమార్, హనుమంతు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : కార్మికుల సంక్షేమమే ధ్యేయమని అనంతపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక దగ్గుపాటి క్యాంపు కార్యాలయం ఎదుట మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అనంతపురం టిడిపి పార్లమెంటు అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, మాజీ మేయర్ స్వరూప, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, సాయికుమార్, పోతుల మంజు, నాగరాజు, మంజుల నారాయణ, అర్జున, మధు, ముత్యాలు, సీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : వైసిపి జిల్లా కార్యాలయంలో ట్రేడ్ యునియన్ నాయకులు కొర్రపాడు హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జెండా ఎగురవేశారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, ఆహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు రాగే పరశురాం, ఎడిసిసి బ్యాంకు ఛర్‌పర్సన్ లిఖిత, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి, పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, కుళ్లాయప్ప, కంబగిరి, రాజేష్, సుమంత్, అంగన్వాడీ యూనియన్ సెక్టార్ మండల అధ్యక్షురాలు రమాదేవి, లీలావతి, పద్మావతి, సుశీల, కార్మికులు, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ సమీపంలో కార్మికులు బుధవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత కండక్టర్ కెఎల్‌ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ శ్రామికవర్గ చైతన్యానికి ప్రతిరూపమే మేడే అన్నారు. కార్మికులంతా ఏకమై సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు కుళ్లాయప్ప, గంగాధర్, పంచాయతీ కార్మికులు ప్రభుదాస్, బాలాజీ, నారాయణస్వామి, శివశంకర్, శ్రీనివాసులు, రాజారెడ్డి, ఉపాధి హామీ కూలీలు, కార్మికులు, ఒప్పంద ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని భగత్‌సింగ్ కాలనీ, వడ్డుపల్లి, తలుపులు, పంపనూరు గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, వ్యవసాయ కార్మిక మండల కార్యదర్శి సోమశేఖర్, మధ్యాహ్న భోజనం జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, చౌడప్ప, వెంకటమ్మ, భగత్‌సింగ్ కాలనీ కార్యదర్శి లక్ష్మన్న, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆటో రాము, రామాంజి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

శింగనమల : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంతోపాటు తరిమెల, నిదనవాడ, రాచేపల్లి, ఆనందరావుపేట, సలకంచెరువు గ్రామాల్లో కార్మిక జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్, నాయకులు ఎర్రిస్వామి, జయరాముడు, నాగరాజు, కుళ్లాయిస్వామి, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, నాగేంద్ర, వెంకటనారాయణ, సుంకన్న, వెంకటస్వామి, సుంకన్న, రామకృష్ణ, శ్రీనివాసులు, మేకల పెద్దన్న, కార్మికులు పాల్గొన్నారు.



అనంతపురం పాతూరులో విజేత హమాలీలకు బహుమతులు అందజేస్తున్న సిఐటియు నాయకులు

పామిడి : స్థానిక కార్మిక, కర్షక భవనంలో బాబా ఫక్రుద్దీన్ అధ్యక్షతన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు ముత్యాలు కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేశు, రైతుసంఘం మండల నాయకులు ఈశ్వరయ్య, మహమ్మద్, నారాయణమ్మ, నరసమ్మ, ఓబుళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జగన్మోహన్‌రెడ్డి, కుళ్లాయప్ప కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెట్టిచాకిరీని నిరసిస్తూ చేపట్టిన పోరాట ఫలితంగానే కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు, ఉరవకొండ, విడపనకల్, కూడేరు మండలాల్లో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉరవకొండలో సిపిఎం కన్వీనర్ మధుసూదన్, వజ్రకరూరు మండలం గులపాళ్యం, వజ్రకరూరు, తమలపాడు గ్రామాల్లో మండల కన్వీనర్ విరుపాక్షి, విడపనకల్‌లో జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, మండల కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, రైతుసంఘం ,సిఐటియు హమాలీ యూనియన్ నాయకులు వెంకటేశులు, సీనప్ప మురళీ, వీరాంజనేయులు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ధనలక్ష్మి, కార్మిక సంఘం నాయకులు శ్రీకాంత్‌వర్మ, ముత్యాలప్ప, లాల్‌స్వామి, రంగమ్మ, చంద్రశేఖర్, రాకెట్ల నాగన్న, షేక్షావలి, సీనా, మహబూబ్‌బాషా, శివ, పుల్లయ్య, భీమప్ప, సునీల్, మునిస్వామి, ఎర్రిస్వామి, రామకృష్ణ, బీరప్ప, జంబు ప్రసాద్, వెంకటేష్, పోతప్ప, వీరభద్రప్ప, నాగరాజు, ధనుంజయ, రామాంజనేయులు, లోకేష్, లేపాక్షి, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : కార్మికుల శ్రమ, పోరాటం వృథా కాదని సిఐటియు జిల్లా సభ్యులు అచ్యుత ప్రసాద్ తెలిపారు. మే డే సందర్భంగా బుధవారం మున్సిపల్, సివిల్ సప్లైస్, శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి పథకాల కార్మికులు వారి వారి కార్యాలయల వద్ద ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అచ్యుత్ ప్రసాద్, కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికుల పోరాటాల ఫలితమే కార్మికుల హక్కులు సాధ్యమయ్యా యని గుర్తు చేశారు.

బొమ్మనహాల్ : మే డే సందర్భంగా బుధవారం మండలంలోని ఉద్దేహాల్, దేవగిరి గ్రామాల్లో సిఐటియు ఆధ్వ ర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రమాదంలో పడిందని, ఈ ప్రమాదం నుంచి బయటపడాలంటే మతం పేరుతో దేశాన్ని నాశనం చేస్తున్న పార్టీని ఢిల్లీ పీఠం నుంచి తప్పించాలని, తద్వారా ప్రజలకు స్వతంత్రత, రక్షణ లభిస్తుందని పేర్కొన్నరు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఎన్నికల్లో ఓటు వేస్తే తప్పకుండా మతం పేరుతో ద్వేషించే పార్టీలకు బుద్ధి చెప్పవచ్చు అన్నారు. కార్యక్రమంలో హమాలీ, మధ్యాహ్న భోజన పథకం సంఘాలు, సిఐటియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలో బుధవారం కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. లక్ష్మీ బజార్, శాంతినగర్‌లో కార్మిక సంఘాల నేతలు ఎర్రజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లికార్జున, నాగరాజు, మధు, సంగమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, అంగ న్వాడీ కార్మిక సంఘం నాయకులు మేరీ, రాధ, యుటిఎఫ్ నాయకులు వెంకటరామిరెడ్డి, రవికుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు. అలాగే రాయదుర్గంలో 22వ ఎన్నికల వార్డులో దళిత భవన నిర్మాణం కార్మిక సంఘ ఆధ్వర్యంలో బుధవారం మే డే జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద వన్నూరప్ప, వైస్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్, సెక్రటరీ సోమశేఖర్, నాగరాజు, శ్రీనివాసులు, రామాంజనేయులు, ధర్మేంద్ర, మల్లి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. పట్టణ శివారులోని జెడ్.వీరారెడ్డి కాలనీలో కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున జెండాను ఆవిష్కరించారు. గాంధీ కూడలిలో మున్సిపాలిటీ కార్మికురాలు లక్ష్మీదేవి జెండాను ఎగరవేశారు. ఆ కార్యక్రమంలో సిఐటియు మున్సిపాలిటీ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు కె.మహేష్, సహాయ కార్యదర్శి టి.సుంకన్న, కోశాధికారి కె.బాలరంగన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
గురువారం 2 మే 2024

తనిఖీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీఎస్పీ

ప్రజాశక్తి కథనానికి స్పందన



కొడికొండ చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఆంధ్ర కర్నాటక సరిహద్దు ప్రాంతం కొడికొండ చెక్‌పోస్టు వద్ద తనిఖీలలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హిందూపురం డిఎస్పీ కంజక్షన్ హెచ్చరించారు. "నిబంధనల అమలులో నిర్లక్ష్యం" అనే శీర్షికన బుధవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హిందూపురం డీఎస్పీ కంజాక్షన్, రూరల్ సిఐ ఈరన్న కొడికొండ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఎన్నికల నేపద్యంలో ప్రత్యేక శ్రద్ధతో ఇప్పటికే రోజువారి మూడు షిఫ్టలతో ముగ్గురు ఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ కి చెందిన సిఐ, ఎస్ఐ, ,హెడ్ కానిస్టేబుల్ లతో పాటు సెబ్ ముగ్గురు కానిస్టేబుల్, సివిల్ ముగ్గురు కానిస్టేబుళ్లు, జీఎస్టీ సిబ్బంది, ఆర్టీవో సిబ్బందితో పాటు అదనపు బలగాలు (సీఆర్పీఎస్,బిఎస్ ఎఫ్ కి చెందిన నలుగురిని) కొడికొండ చెక్‌పోస్టులో నియమించామన్నారు. వీరికి మూడు షిఫ్టలు ఏర్పాటు చేశామనివిధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా అందరూ రోజు వారి తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సిసి టీవీలను పరిశీలన చేస్తామని అన్నారు. తనిఖీలలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గంగాధర్,సెబ్ సిఐ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం : కలెక్టర్



వీడియో కాన్ఫరెన్సులో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఎన్నికల నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిఆర్ఓ కొండయ్య తో కలసి జిల్లాలోని రిటర్నింగ్ అధికారులతో పలు అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించి ఆయా నోడల్ టీంలు సమన్వయంతో అప్రమత్తంగా ఉంటూ పని చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఒక పార్లమెంట్, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలని, ఎక్కడైనా పెండింగ్లో ఉంటే అవి పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గాల బిఎల్ఓ ద్వారా ఓటర్ స్లిప్పింగులు పంపిణీ వేగవంతం చేయాలన్నారు. ఈనెల 4,5 తేదీల్లో పిఒలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. 85 ఏళ్ల దాటిన సీనియర్ సిటిజన్లు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిన నేపథ్యంలో అర్హులైన వారిని గుర్తించి ఓటింగ్ అవకాశం కల్పించాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆమోదించిన వారికి ఇంటి వద్దనే ఓటు వేసే విధంగా సత్వర చర్యలు చేపట్టాలన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం : వైసిపి



ఎన్నికల ప్రచారంలో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



పార్టీలోకి చేరిన వారితో మక్బూల్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన టిడిపి కుటుంబాల సభ్యులు వైసిపిలో చేరారు. నల్లమాడ మండలం బాసంవారి పల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు, ఒడిసి మండలం ఇనగలూరు పంచాయతీ పరిధిలోని బోడెద్దుల వాండ్లపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీలో చేరాయి. వారందరికీ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పార్టీ కండువాలు వేసి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కూటమిలు ఏకమైనా జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పుట్టపర్తిలో తాను గెలుపొందడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన పాస్టర్లు, ఆర్ఎంపిల్లు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పుట్టపర్తి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 14, 15 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయావార్డుల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి మున్సిపాలిటీ 34వ వార్డులో వార్డు కౌన్సిలర్ బొబ్బిలి రవి ఆధ్వర్యంలో కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ కు మద్దతుగా దిల్షాద్ పర్వీన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్‌ని,ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి, నాయకులు షాను, సలాం బీడీ ఆదిల్, పరికి ఫైరోజ్ ,సనివుల్లా, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు

కొత్తచెరువు రూరల్ : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, కాపు నాడుజిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిన్ సూరి, మేజర్ పంచాయతీ సర్పంచి రాధా నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక గాంధీ నగర్, పెద్దమ్మ చాకల వీధి, వడ్డెర కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, అంగడి సత్తి, నారాయణ, ఎల్లప్ప, కృష్ణమూర్తి, అశోకు, జాకీరు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : తలుపుల మండల బత్రేపల్లి పంచాయతీ మూలపల్లి కి చెందిన తాళ్లపల్లి పెద్ద రమణయ్య వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, సీనియర్ నాయకులు కుర్లి శివారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రత్యేకహోదా..



ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు

ప్రజాశక్తి - పరిగి

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పెనుగొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బోయ నర్సింహులు అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం పరిగి మండలంలోని బీచిగానిపల్లి, శిగిపల్లి, నరసాపురం సిరికులం పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు రెండులక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆపార్టీ నాయకులు ఈశ్వరప్ప, ఎర్రగుంట మూర్తి, రామాంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత, నేరాల నియంత్రణకు ప్రాధాన్యత

ఎస్పీ మాధవరెడ్డి



ఉద్యోగ విరమణ పొందిన అధికారి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో పోలీసులను నిక్కచ్చిగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్‌బి, సిసిఎస్‌లో ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన అజయ్ కుమార్, మక్బూల్‌బాషాను జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పందన చాంబర్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ అంటేనే ఎంతో కఠినంగా ఉంటుందని అన్నారు. కఠినమైన పరిస్థితులను కూడా అధిగమించి పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం ప్రజల భద్రతకు నేరాల నియంత్రణ కాకుండా పోలీస్ శాఖకు ఎన్నో సేవలు అందించారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ విష్ణు, ఎఆర్ డిఎస్‌పి జెడ్ విజయకుమార్, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఏవో సుజాత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

'టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి'



హిందూపురం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బ్రాహ్మణి



పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకటప్రసాద్



బుక్కపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి దేశంలోనే ఒక మోడల్ గా తీర్చిదిద్దడమే బాలకృష్ణ లక్ష్యమని దానికోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని నారా బ్రాహ్మణి అన్నారు. బుధవారం పట్టణంలోని జేవిఎస్ ఫంక్షన్ హాల్ లో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ శక్తి మహిళా ఆత్మీయ సమావేశంలో నారా బ్రాహ్మణి తో పాటు నందమూరి వసుంధర దేవి, బాలయ్య కుమార్తె తేజస్విని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతు అన్ని రంగాల్లో అనిచి వేతకు గురవుతున్న మహిళలను గుర్తించి ఆస్తిలో సమాన హక్కును కల్పించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. మహిళలు చదువుకోవాలని కోసం ప్రత్యేకంగా మహిళా విశ్వవిద్యాలయాన్ని, రాజకీయాల్లో సైతం రాణించడానికి స్థానిక సంస్థ ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత సైతం ఆయనకే దక్కుతుందన్నారు. మహిళా సాధికారత ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత పది సంవత్సరాల లో హిందూపురం ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. రాబోవు రోజుల్లో హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా చిలమత్తూరు మండలంలో ఉన్న అన్ని చెరువులకు నీటిని అందించడమే బాలకృష్ణ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పరిమళ, సుమిత్ర, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

తనకల్లు : మండల పరిధిలోని సిఆర్. పల్లి, ఈతోడు, గ్రామపంచాయతీల పరిధిలో గల గ్రామాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ బుధవారం ఎన్నికలప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని ఈతోడు, సిఆర్ పల్లి, కొట్టు వారి పల్లి, తురకవాండ్లపల్లి, తొట్లి వారి పల్లి రాకుంట్లపల్లి, బిల్లురు వాండ్లపల్లి, చెరువుపల్లి, ఉప్పొల్లపల్లిలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, కావడి ప్రవీణ్ కుమార్, శంకర్ నాయుడు, రాజారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, సోంపాలెం నాగభూషణ, తోట సరోజమ్మ, పి పార్వతమ్మ, మహబూబ్ బాషా, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : టిడిపి ఎమ్మెలే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి బికె. పార్థసారధికి మద్దతుగా ఆపార్టీ స్థానిక నాయకులు బుధవారం ప్రచారం చేశారు. పట్టణంలోని రెండవ వార్డులో ఇంటింటికి వెళ్లికూటమి ప్రకటించిన మేనిఫెస్టో లోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే గణేష్ సర్కిల్ నుంచి పోస్ట్ ఆఫీస్ వీధి వీధులలో రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో యువ నాయకులు రామ్ లక్ష్మణులు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు బెస్త చలపతి, పిసి. గంగన్న, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్, మాజీ వైస్ చైర్మన్ కడియాల రాము, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మోహన్ నాయుడు, షామీర్, చిన్న కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : టిడిపి ప్రభుత్వ హయాంలోనే రజకులు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో రజకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే రజకులు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించారని అన్నారు. వైసిపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను విస్మరించిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రజకులు, బడుగు బలహీన వర్గాలను అన్ని విధాలుగా అభివద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకే యశోద, వెంకటరాముడు, బాలు, సుబ్బారెడ్డి, లావణ్య గౌడ్, చిన్నకృష్ణ, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకే వలస కార్మికుల మద్దతు ఇస్తున్నట్లు అఖిల భారత వలస కార్మికుల జాతీయ అధ్యక్షుడు మందడి భాస్కర్ తెలిపారు.ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీ సత్య సాయి, అనంతపురం జిల్లాల నుండి బ్రతుకుతెరువు కోసం బెంగళూరు, హైదరాబాద్ ఇతర నగరాలకు వలస వెళ్లిన కార్మికుల మద్దతు తెలుగుదేశం పార్టీకి ఉంటుందని అన్నారు. బెంగళూరు నగరంలో నివాసం ఉన్న ఆంధ్ర , వలస కార్మికలను ప్రతిరోజూ కలుస్తూ ఈ నెల 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ఉమ్మడి పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేయాలని, అక్కడ ఉన్న తెలుగు ప్రజలకు తెలియజేస్తూ విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం, డబ్బు నిలువలపై సమాచారం ఇవ్వండి

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

సార్వత్రిక ఎన్నికలలో మద్యం డబ్బుతో ప్రలోభాలు పెట్టి ఓట్లు దండుకొని రాజకీయ నాయకుల సమాచారం తమకు అందించాలని శ్రీ సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమం, అభివృద్ధి, ప్రజల యోగక్షేమాలను పట్టించుకునే నాయకులను ప్రజలు స్వచ్ఛందంగా ఎన్నుకోవాలని కోరారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని 28వ వార్డుకు చెందిన పలువురు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మంజులశ్రీనివాసులు, వెంకట్, వెంకటేశ్, కుమార్, పురుషోత్తం, మంజుల బాలాజీ, సాయి, రాజేశ్, గణేశ్, బాబావలీ, కల్యాణ్ తదితరులు జనసేనలోకి చేరారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న పరిపూర్ణానంద స్వామి బుధవారం కొల్లకుంట అంజినేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లకుంట, ఇందిరమ్మ కాలోని తదితర ప్రాంతాలలో ప్రతి గడపకు వెళ్లి తాను విడుదల చేసిన సప్తపది, నవ సంకల్పాల గురించి వివరించారు.

తనిఖీల్లో నగదు స్వాధీనం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఎటువంటి బిల్లులు లేకుండా నగదును తీసుకెళ్తున్న వ్యక్తి నుండి రూ.1.40,150ల నగదును స్వాధీనం చేసుకున్నట్టు వన్‌టౌన్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. బుధవారం స్థానిక ఎర్రగుంట్ల సర్కిల్లో తనతోపాటు ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం కుమ్మరగ్రామానికి చెందిన గుంతలపుల్లయ్య, అదే మండలం నరసాపురం గ్రామానికి చెందిన సింగనమల రమేష్ రూ.1,40,150 నగదును తీసుకువెళుండటంతో స్వాధీనం చేసుకున్నామన్నారు. నిర్దేశించిన విలువకు మించి డబ్బులు రవాణ చేయరాదని సిఐ తెలిపారు.

హిందూపురం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇటీవల నగదు, మద్యం, బంగారం, వెండి వంటివి సీజ్ చేస్తున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. ఎన్నికల వేళ తనిఖీలు కూడా ముమ్మరం చేశారు. బుధవారం పట్టణంలోని మోత్కుపల్లి వద్ద వన్ టౌన్ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహనాల తనఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

డాక్టర్ శంకరప్ప సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మాజీ పుడా చైర్మన్, ప్రజా వైద్యుడు, తెలుగుదేశం దివంగత నేత డాక్టర్ శంకరప్ప సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ శంకరప్ప 16వ వర్ధంతిని మామిల్లకుంట క్రాస్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కడియాల సుధాకర, బెస్త చలపతి, చైర్మన్ మాజీ ఏడీసీసీ చైర్మన్ సరిపుటి సూర్యనారాయణ, కమ్మ సంఘం అధ్యక్షులు నాగన్న ,పి సీ గంగన్న ,రామలక్ష్మణులు, కడియాల రాము, బాలాజీ విద్యాసంస్థల అధినేత విశ్వనాధ్, మాజీ సర్పంచులు చంద్రశేఖరప్ప, కిలారి చంద్రశేఖర్, ఎంపిటిసి గోపాల్ డీలర్ నారాయణ స్వామి తదితరులు శంకరప్ప సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శంకరప్ప వైద్యవృత్తిలోనే కాకా తెలుగుదేశం పార్టీకి ఎనలేన సేవ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డాక్టర్ శంకరప్ప అభిమానులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలు



పుట్టపర్తిలో నిర్వహించిన ర్యాలీలో నాయకులు



కదిరిలో జెండా ఆవిష్కరణలో నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కార్మికులు తమ హక్కుల సాధన కోసం మేడే ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పోరాడాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్. వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం చిత్రావతి వంతెన నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీతో వచ్చి మున్సిపల్ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ చేసి మేడే వేడుకలు నిర్వహించారు. పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇఎస్. వెంకటేష్ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి కేవలం 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేసి జైలులో కుక్కడం బాధాకరమన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కోట్లాదిమంది పోరాడి సాధించుకున్న ఉక్కు పరిశ్రమను తెగ నమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాళ్ల అంజి, శ్రావణి, సిద్దు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్, పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, హరికృష్ణ, ప్రతాప్ రెడ్డి, ఎస్ఎస్ఎఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఓబిరెడ్డి, నాగరాజు, సత్యసాయి వాటర్ వర్కర్స్ నాయకులు మధుసూదన్, ప్రభాకర్, మున్సిపల్ కార్మిక నాయకులు నాగార్జున, నరసింహా, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరింప చేస్తున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ తెలిపారు. మే డే సందర్భంగా బుధవారం కొత్తచెరువులోని నాలుగు రోడ్ల కూడలిలో నెహ్రూ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కొమ్ముకాస్తుంది అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోర్టులను ఏర్పాటు చేసిందని, అవి కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా పనిచేస్తున్నాయన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, పని గంటలు నిబద్ధత ఉండాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ, ఆటో, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాఉ విఫలమవుతున్నా యన్నారు. ఇకనైనా కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి చట్టాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, సిఐటియు మండల కార్యదర్శి ముత్యాలు, శ్రావణి, బుక్కపట్నం మండల కార్యదర్శి అంజి, పట్టణ కార్యదర్శి గంగాధర్, భవన నిర్మాణ కార్మికులు చెన్నకేశవులు, రంగప్ప, హమాలీ యూనియన్ నాయకులు జయరాం, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : నాడు కార్మికులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సాధించుకోన్నా హక్కుల సాధన కోసం నేడు కార్మికులు పోరాటాం చేయాల్సిన సమయం వచ్చిందని సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు అన్నారు. బుధవారం పట్టణంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణం, కష్టజీవులు మణేసముద్రం సిపిఎం కాలనీ, ప్రికాట్ మిల్, వ్యవసాయ మార్కెట్ యార్డు రహమత్ పురం, సివిల్ సప్లై కార్మికులు, ఇందిరమ్మ కాలనీ, ఆటో గవర్నమెంట్ హాస్పిటల్, గురునాథ్ సినిమా హాలు, కొడిపీ స్టాండ్ తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి జగదీష్, మల్లి, ఆనంద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, సిఐటియు సీనియర్ నాయకులు రాజప్ప, ఆటో సంఘం రామక్రిష్ణ, బాబ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లావణ్య, శైలజ, ఫ్రీకాట్ లక్ష్మీ నారయణ రెడ్డి, నందీశ్వర, మెడికల్ రెఫ్స్ ఇస్మాయిల్, ఐద్వా మహిళా సంఘం జోతమ్మ, ఇండ్ల స్థలాల కమిటీ నాయకుల లక్ష్మీ దేవి, నాజియ, రెడ్డమ్మ నాయుడు ఆదినారాయణతో పెద్ద ఎత్తున ఆయా సంఘాలన నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో ... తుమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, చైతన్య గంగి రెడ్డి పాల్గొని ఎర్ర జెండాను ఆవిష్కరించారు. నాయకులు మేడే విశిష్టతను వివరించారు. కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమకుంట కార్మిక సంఘం అధ్యక్షులు రవి కుమార్, మారుతి రెడ్డి, కార్మిక నాయకులు పి బాబు, దేవరాజు, మూర్తి, చిన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు నాయకులు జివెల్ నరసింహులు విమర్శించారు. మే డే సందర్భంగా బుధవారం పట్టణంలోని అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్, సివిల్ సప్లైస్ గోడౌన్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్ల ఆధ్వర్యంలో నిజాంవలి కాలనీలో జెండాను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి 8 గంటల పని దినం సాధించుకున్నారన్నారు. నేటి ప్రభుత్వాలు కార్మికలు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా కార్మిక చట్టాల్లో మార్పులు తేవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా కార్మికులకు సంబంధించిన కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం రాబోయే రోజుల్లో మరోమారు కార్మికులందరినీ కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, నారాయణ, ఫాజిల్, అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తిరుపాలు, బాలకృష్ణ, జనార్ధన, సూరి, చెన్నకృష్ణ, నర్సింహమూర్తి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మహబూన్నీస, సుజాత, సివిల్ సప్లైస్ గోడౌన్ నాయకులు ఫకృద్దీన్, శివ, మాబాషా, ఖలందర్ పాల్గొన్నారు.

రొద్దం : మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఉద్యమిద్దామని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా బుధవారం రొద్దంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జయమ్మ ఎర్రజెండాను ఆవిష్కరించారు. రమేష్ మాట్లాడుతూ బానిసత్వం నుంచి విముక్తి, 8 గంటల పని విధానం కోసం అమెరికాలోని చికాగో నగరంలో అనేక మంది కార్మికులు ప్రాణాలర్పించారని వారి నెత్తుటి గుడ్డే ఎర్రజెండా అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మే డేను జరుపుకుంటున్నారన్నారు. అనంతరం ప్రజాశక్తి మే డే స్పెషల్‌ను అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఫకృద్దీన్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు జయమ్మ, సెక్టార్ లీడర్లు శ్యామల గౌరీ, పద్మ, సరస్వతి, అలివేలమ్మ, అనిత, అరుణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక వాల్మీకి సర్కిల్‌లో స్థానిక సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లు, తదితర కార్మికుల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఎర్రజెండా చేతబూని ర్యాలీ నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్మికులను హీనంగా చూస్తోందని మండిపడ్డారు. ఇలాంటి ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎరజ్రెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమయ్య, రంగప్ప, రాజగోపాల్, శ్రీకాంత్, వెంకటేష్, గంగరాజు, చాంద్‌బాషా, రవి, నారాయణస్వామి, మాబు, అంగన్వాడీ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వేడుకల్లో సిపిఎం, సిఐటియు నాయకులు

సోమందేపల్లి : పెనుకొండ పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద ఘనంగా మే డే నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు బావమ్మ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న, గంగాధర్, మాబున్నీసా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిన్న వెంకటేష్, ఆటో యూనియన్ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలోని ఎఫ్‌సి గోడౌన్ కార్మికులు మే డేను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎర్ర జెండాను ఎగరవేశారు. వారు మాట్లాడుతూ హమాలీల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. కార్యక్రమంలో హమాలీల యూనియన్ నాయకుడు గంగాధర్, బాబావలి, నరసింహులు, కార్మికులు పాల్గొన్నారు.

లేపాక్షి : మే డే సందర్భంగా స్థానిక ప్రధాన కూడలిలో సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కులకు భంగం వాటిళ్లకుండా ప్రజాస్వా మ్యంలో పనికి తగిన వేతనం, సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందన్నారు. కార్మికుల హక్కుల కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తూ విజయవంతం చేయడం అంగన్వాడీల ఐక్యతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు ధనమ్మ, భాగ్యమ్మ, సుధామాధవి, నాయకులు నరసింహప్ప, ఆటో డ్రైవర్ కార్మికులు రఘు, సాంబ, యానిమేటర్ గంగులప్ప, హమాలీలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : మేడే వేడుకలను సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలోకార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం ప్రపంచకార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సీపీఎం, సీఐటీయూ, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం శ్రామిక మహిళా ఉమ్మడిజిల్లాల కన్వీనర్ దిల్షాద్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపట్టడానికి ముందుంటామన్నారు. అనేక మంది త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ ఖాన్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, సీనియర్ నాయకుడు ఎస్‌హెచ్ భాష, బాలాజీ, షెక్షావలి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ పారిశుధ్య కార్మికులు బియ్యం గిడ్డంగి వద్ద హమాలీలు బుధవారం కార్మికుల దినోత్సవంలో భాగంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కేకే రాజారెడ్డి, పారిశుధ్య కార్మికులు అక్కులప్ప, ఆంజనేయులు, నరసింహులు, కదిరప్ప, హమాలీలు కొండయ్య, ఎర్రదొడ్డి బయన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు

కదిరి టౌన్ : మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మే డే వేడుకలలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వేమయ్య యాదవ్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి మాట్లాడుతూ మేడే ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరి, నాగరాజు, ఇంజనీరింగ్ సెక్షన్ జిల్లా నాయకులు రంగనాథ్, గంగాద్రి పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : మేడే జెండాను సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రమణ, సిఐటి మండల అధ్యక్షులు కుల్లాయప్ప, మండల కార్యదర్శి శ్రీరాములు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఆశీర్వాదమ్మ, వరలక్ష్మి ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కేశవ, శ్రావణి, శ్రీనివాసులు, మన్సూర్, చంద్రకళ, సుజాత, శ్యామల, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మే డే సందర్భంగా స్టాక్ పాయింట్ ఆఫీసు వద్ద నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, పంచాయతీ వర్కర్లు, వీఆర్ఏలు, స్టాక్ పాయింట్ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్థానిక గనే నాయక్ స్థూపం వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో సిపిఎం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడే ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బ్యాళ్ళ అంజి, సిఐటియు నాయకులు రామదాసు, సుబ్రహ్మణ్యం, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ కేంద్రం, సుందరయ్యకాలనీ, కోడూరు ఆటో స్టాండ్‌ల వద్ద మే డే వేడుకలను సిఐటీయు మండల నాయకులు వెంకటేష్ , వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐఇయు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : కార్మికులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించినప్పుడే ఆ సంస్థ పురోభివృద్ధి సాధిస్తుందని జిల్లా అదనపు జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. బుధవారం కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి మండలం కోడిగినహళ్లి ఫ్రీ కాట్ మిల్ ఆవరణలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్మికులకు హక్కులు ఎంత ముఖ్యమో బాధ్యతలు కూడా అంతే ప్రధానమన్నారు. సంస్థలో తప్పనిసరిగా కార్మికులకు ఎనిమిది గంటల పని వేళలను మాత్రమే అమలు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అంతకుమించి ఎక్కువ పని వేళలను విధించరాదని తెలిపారు. ఒక సంస్థ అభివృద్ధి చెందాలంటే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. దీనిపై యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా మహిళా కార్మికులకు అవసరమైన సౌకర్యాలను యాజమాన్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లు హెచ్‌ఆర్ హెడ్ నరసింహ స్వామి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సురేష్ బాబు, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, న్యాయవాదులు గోపాలకృష్ణ, రవిచంద్ర, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిందూపురంలో ర్యాలీలో పాల్గొన్న నాయకులు



సోమందేపల్లిలో ర్యాలీలో పాల్గొన్న నాయకులు



కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

తనకల్లు మండలంలోని బొంతలపల్లి గ్రామానికి చెందిన 15 వైసిపి కుటుంబాలు బుధవారం కదిరి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వై.శశికుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎస్.రామిరెడ్డి, పి.వెంకటమల్లిరెడ్డి, పి.లక్ష్మీనారాయణ, కుమార వెంకటేష్, చింతల మహేష్, నగోళ్ల మరెప్ప, జి.కష్ణారెడ్డి, ఎం.శ్రీనివాసులు, జి.తులసి, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మోపురిశెట్టి చంద్రశేఖర్, రవీంద్రారెడ్డి, నరసింహులు, నీలకంఠారెడ్డి, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జెరిపిటి రవి, శీన, నారపరెడ్డి, రమణ, రాజునాయక్, మౌలా, తాజుఖాన్, ఆనంద్, రాజశేఖర్, మహేష్, మౌలాఖాన్, అర్షద్‌ఖాన్, కృష్ణారెడ్డి, వై.రాజారెడ్డి, ఎద్దుల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను టిడిపికి వేయండి : 'కందికుంట'

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కదిరి నియోజకవర్గ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సైకిల్ గుర్తుకు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తాను ఎన్‌డిఎ కూటమి తరపున కదిరి నియోజవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను. మీ పోస్టల్ బ్యాలెట్‌ని సైకిల్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నాను అని కందికుంట ఆ ప్రకటనలో కోరారు.

ఉద్యోగ విరమణ సన్మాన సభ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిహెచ్‌ఎన్ శ్రీలత బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. దీంతో తోటి ఉద్యోగులు ఆమెను శాలువా, పూల మాలలతో సన్మానించారు. డి.హీరేహాల్ డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ ట్రైన్ టికెట్ లాంటిదని, ఎక్కడ ఉద్యోగంలో చేరాము, ఎక్కడ ఉద్యోగ విరమణ పొందాము అనే దానికంటే ఉద్యోగంలో ఉన్నంతకాలం ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తూ ప్రజలకు వైద్య సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రధానమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఆమె కుటుంబ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-రొద్దం

పెనుగొండ వైసిపి ఎమ్మెల్యే, హిందూపురం ఎంపి అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీ శ్రేణులు బుధవారం మండలంలోని భూచర్ల గ్రామపంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. నూతన మేనిఫెస్టోలోని పథకాలను ఓటర్లకు తెలిపి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఉషశ్రీచరణ్‌ను, ఎంపిగా బోయ శాంతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారు మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలం టే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బి.నారాయణరెడ్డి, ఎం.నారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి, కలిపి శ్రీనివాసులు, బూచర్ల సర్పంచి సోమిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

అంతర్జాతీయ ప్రమాణాలతో

"దరూర్ లైఫ్ స్టూడియో" స్విమ్మింగ్ అకాడమీ

మొదలైన సమ్మర్ క్యాంప్.. "దరూర్ లైఫ్ స్టూడియో" అధినేత దరూర్ ఓబుళ నాయుడు

ప్రజాశక్తి - అనంతపురం

వేసవి సెలవుల సందర్భంగా అనంతపురం శ్రీనిగర్ కాలనీ అయ్యప్ప గుడి సమీపంలో "దరూర్ లైఫ్ స్టూడియో" దరూర్ స్విమ్మింగ్ అకాడమీలో ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు దరూర్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ అధినేత దరూరు ఓబుళ నాయుడు తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రణాళికలతో రాయలసీమ స్థాయిలో ఆధునిక వసతులతో ఇండోర్ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారుగా ఎకరా స్థలంలో మినీ ఒలింపిక్ సైజు పూల్ నిర్మాణం చేసినట్లు చెప్పారు. వేసవి సెలవుల రిత్యా నిష్ణాతులైన కోచ్‌ల నేతృత్వంలో ఉదయం ఆరుగంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం ఆరు నుంచి ఎనిమిది గంటల వరకు శిక్షణ తరగతులను నిర్వహించుతున్నట్లు తెలిపారు. ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు



అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ అకాడమీ



స్విమ్మింగ్ పూల్‌లో ఈత నేర్చుకుంటున్న చిన్నారులు

చేయటంతో పాటు పూల్‌లో ప్రత్యేకమైన నియమ నిబంధనలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రత్యేకమైన స్విమ్మింగ్ దుస్తులు, కళ్లజోళ్లు, శరీరశుద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తునట్లు చెప్పారు. స్విమ్మింగ్ మీద మక్కువతో సుధూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా అనంతపురంలోనే అతి తక్కువ సమయంలో ఈత నేర్చుకునే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలో ఏర్పాటు చేశామన్నారు. స్విమ్మింగ్‌తో పాటుగా ఆసక్తి గల వారిని స్విమ్మింగ్ పోటీలకు తయారు అయ్యేలా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌తో పాటుగా అతి త్వరలో అత్యాధునిక సౌకర్యాలతో జిమ్, ఎరబిక్, యోగా సెంటర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్ననట్లు చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా శిక్షణ శిబిరం రుసుం నిర్ణయించినట్లు చెప్పారు.



వైసిపిలో చేరిన వారికి పార్టీ కండువా వేస్తున్న ఉషశ్రీ

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-గోరంట్ల

గోరంట్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి సరోజ భర్త నాగేనాయక్ బుధవారం పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ సమక్షంలో వైసిపిలో చేరారు. నాగేనాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయు వృత్తికి విఆర్‌ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్) ఇచ్చి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆయన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వైసిపి విధానాలు నచ్చి, ఆ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. వైసిపి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆయనతో పాటు బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంద మంది వైసిపిలో చేరగా ఉషశ్రీచరణ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

టిడిపిని గెలిపించండి : కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఎపి అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి అవసరమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కాలవ బుధవారం మండలంలోని కెంచానపల్లి, జుంజరంపల్లి, బి.ఎన్ హళ్లి, బొమ్మకపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మరోసారి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు సోమశేఖర్, లచ్చన్న, వీరేష్, సిద్ధప్ప, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

"ఆర్యన్ షూటింగ్ స్పోర్ట్స్" అకాడమీలో..

హై పర్‌ఫార్మెన్స్ ట్రైనింగ్ క్యాంపు

నిర్వాహకులు జె.శ్రీకాంత్ , కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - అనంతపురం

అనంతపురం రాంనగర్ 80 అడుగుల రోడ్డులో నీరు ప్రగతి పార్కు సమీపంలోని' 'ఆర్యన్ షూటింగ్ స్పోర్ట్స్" అకాడమీలో హై పర్ఫార్మెన్స్ ట్రైనింగ్ సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జంపాల శ్రీకాంత్, కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల సందర్భంగా 2024 షూటింగ్ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి షూటింగ్ శిక్షణా తరగతులకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. షూటింగ్‌లో శిక్షణ కోసం మహా నగరాలకు వెళ్లనవసం లేకుండా అనంతపురంలోనే నిష్ణాతులైన షూటర్స్‌తో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటు ఫీజులలోనే శిక్షణా తరగతులను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి ఎనిమిది గంటల వరకు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. తమ సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థులు కాంపిటీటీవ్ పోటీలకు అర్హత పొందేలా శిక్షణ ఇస్తున్నట్లు



షూటింగ్‌లో సాధన చేస్తున్న చిన్నారులు

చెప్పారు. హై పర్‌ఫార్మెన్స్ ట్రైనింగ్ క్యాంపులో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, ఎయిర్ పిస్టల్, ఓపెన్ సైట్ రైఫిల్ శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. అడ్వాన్స్‌డ్ వెపన్స్ ద్వారా శిక్షణను అందిస్తున్నట్లు చెప్పారు. పిల్లలతో పాటు గన్ షూటింగ్ పై ఆసక్తి ఉన్న పెద్ద వారికి సైతం ప్రత్యేక శిక్షణ తరగతులను అందిస్తున్నట్లు చెప్పారు. "ఆర్యన్ ష్యూటింగ్ స్పోర్ట్స్" అకాడమీ అందిస్తున్న ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి

ఉరవకొండ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పతంలో ముందుకు సాగుతుందని ఉరవకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉరవకొండ పట్టణంలోని 10,14వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రాష్ట్ర అభివద్ధిని గాడికొదిలేశారన్నారు. టిడిపి, వైసిపిలు కేంద్రంలో బిజెపికి కొమ్ము కాస్తూ రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేశారని ఆగ్రహం వ్యకం చేశారు. రాష్ట్రాభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి గెలుపు కోసం ఆయన కుమారుడు అవినాష్ రెడ్డి ఎన్నికల ప్రచారం విస్తతంగా చేపట్టారు. ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామం, విడపనకల్ మండల పరిధిలోనే కరకముక్కల గ్రామంలో ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు.

నేత కార్మికులు టిడిపిలో చేరిక

గోరంట్ల : గోరంట్ల పట్టణానికి చెందిన కట్టా



టిడిపిలోకి చేరిన వారికి కండవా వేసి ఆహ్వానిస్తున్న సవితమ్మ

నారాయణ రామచంద్ర ఆధ్వర్యంలో పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో గోరంట్లకు చెందిన నేత కార్మికుల 20 కుటుంబాలు టిడిపి లో చేరాయి. వారికి సవితమ్మ టిడిపి కండవా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఆమె వారికి భరోసా ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యువ శేఖర్, యువ నాయకుడు జీనవాండ్లపల్లి నరేంద్ర, పాల్గొన్నారు.

దుర్మార్గ పాలనకు చరమగీతం పాడండి : కాలవ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు కోరారు. ఆయన బుధవారం మండలంలోని బండూరు, దేవగిరి గ్రామాల్లో ఎన్నిక ప్రచార నిర్వహించారు. దేవగిరి గ్రామంలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధిని 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లిన మూర్ఖుడు జగన్ అన్నారు. అలాంటి పార్టీకి ఓటు వేస్తే ఏపి అభివృద్ధి మరో 20 ఏళ్ల వెనక్కిపోతుందన్నారు. టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా అంబికా లక్ష్మినారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, నాయకులు అప్పారావు, గ్యాస్ గోవిందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే కురుబలకు ప్రాధాన్యత : కాలవ

ఉద్దేహాల్ గ్రామంలో కురుబ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి హయాంలో కురుబ కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎంతోమందిని ఎంపిపిలు, జడ్పిటిసిలుగా, ఎమ్మెల్యేలు, ఎంపిలను చేసిన ఘనత టిడిపిదే అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి, బొమ్మనహాల్, ఉద్దేహాల్, గోనెహాల్, కొత్తూరు, కృష్ణాపురం, నిమ్మకల్, సిద్ధరాంపురం, గోవిందవాడ, దర్గాహొన్నూరు, శ్రీధర్‌ఘట్ట, సింగేపల్లి, చంద్రగిరి, ఉంతకల్లు గ్రామాల కురుబ సంఘం నాయకులు భారీగా పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసిపి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-బొమ్మనహాల్

వైసిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల గెలుపు కోసం బుధవారం వైసిపి శ్రేణులు మండలంలోని కల్లుహోల, బొల్లనగుడ్డం, తారకాపురం గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. వైసిపి మండల నాయకులు ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే నూతన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాయదుర్గం ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని, అనంతపురం ఎంపిగా శంకర నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపికి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆపేస్తారని, కూటమి హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి కదిరిదేవరపల్లి రైలు

పాక్షిక రద్దు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-రాయదుర్గం

కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి మధ్య ప్రయాణిస్తున్న ట్రైన్ నెంబర్ 07589/07590 రైలు సర్వీసు పాక్షిక రద్దు గడువును మరో 3 నెలలు పొడిగించినట్లు నైరుతి రైల్వే హుబ్బల్లి డివిజన్ సీనియర్ డివిజనల్ ఆపరేషన్ మేనేజర్ భట్టాచార్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం-కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ల మధ్య మరమ్మతులు, అభివృద్ధి పనుల దృష్ట్యా కదిరిదేవరపల్లి, గుంతకల్లు నడుమ మే నుంచి ఆగస్టు 1వ తేదీ వరకూ ఈ రైలు సేవలను నిలిపివేసినట్లు తెలిపారు. అప్పటి వరకూ ఈ రైలు గుంతకల్లు నుంచి తిరుపతి మధ్య మాత్రమే ప్రయాణిస్తుందని ప్రయాణికులు గమనించాలని కోరారు. ఈ రైలు సేవలను ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇన్ని నెలల పాటు రైలు సేవలను రద్దు చేయడం పట్ల ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఓటు హక్కు వినియోగానికై ప్రత్యేక రైలు సర్వీస్

ఉత్తర కర్నాటకలో ఈ నెల 7వ తేదీ రెండో విడత లోకసభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ప్రయా ణికుల సౌకర్యార్థం నైరుతి రైల్వే ప్రత్యేక రైలు సర్వీస్‌ను ప్రవేశపెట్టింది. బెంగళూరులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య టర్మినల్(ఎస్ఎంవిబి) నుంచి రైలు నెంబర్ 06231 ఈ నెల 6వ తేదీ సాయంత్రం 7 గంటలకు ఎస్ఎంవిబి(బెంగళూరు) స్టేషన్ నుంచి బయల్దేఇ తుమకూరు, అరసికేరే, బీరూరు, చిత్రదుర్గ, రాయదుర్గం, బళ్లారి కంటోన్మెంట్, తోరణగల్లు, హొస్పేట, కొప్పల్, గదగ్, బాదామి, బాగల్కోట్ మీదుగా 7వ తేదీ ఉదయం 10:30 గంటలకు విజయపుర(బీజాపూర్) స్టేషన్ చేరుతుంది. ట్రైన్ నెంబర్ 06232 7వ తేదీ సాయంత్రం 7 గంటలకు విజయపుర నుంచి బయల్దేరి అదే మార్గంలో ప్రయాణించి 8వ తేదీ ఉదయం 11:15 గంటలకు బెంగళూరులోని ఎస్ఎంవిబి స్టేషన్ చేరుతుంది. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఓట్లే తప్ప సమస్యలు పట్టవా?

ఉద్దేహాల్‌లో నీటి ఎద్దడిపై ప్రజల ఆగ్రహం

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో వారం రోజుల నుంచి తాగునీటి ఎద్దడి తీవ్రమైంది. విధి లేని పరిస్థితుల్లో గ్రామస్తులు ఎద్దుల బండ్లు, ద్విచక్ర వాహనాలపై సమీపంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని బోయ గోవిందు, అంజి, వెంకటేశులు, రవి వాపోయారు. వారు మాట్లాడుతూ ఎన్నికల సమయం కావడంతో ప్రతి రోజూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు జెండాలు పట్టుకుని ఇళ్ల వద్దకు ఓట్లు అడగడానికి వస్తున్నారు కానీ ఏ ఒక్కరూ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 7వేల జనాభా ఉండగా ఏడు రోజులకు ఓ సారి తాగునీరు అందిస్తే అవసరాలు ఎలా తీరుతాయని ప్రశ్నిస్తున్నారు. సచివాలయం ఏరియా, బండూరు రోడ్డు, గుంటూరు క్యాంపు, ఎస్సీ కాలనీ, తిమ్మాలాపురం రోడ్డులో నీటి కోసం ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏ ఒక్కరూ తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని మండిపడుతున్నారు.

Format C-1
Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and Address of Candidate: **KETHIREDDY PEDDA REDDY, Son of Late KETHIREDDY RAMI REDDY, Door No. 15/1014, Bhagathsingh Nagar, Tadipatri Town-515411, Ananthapuramu District.**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **Legislative Assembly of Andhra Pradesh.**

Name of Constituency : **151-TADIPATRI Assembly Constituency.**

I, KETHIREDDY PEDDA REDDY , a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Honourable Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 853/2020 Tadipatri Town Police Station	Under Investigation	U/s.147, Punishment for Rioting, U/s. 148, Punishment for Rioting armed with deadly weapon, U/s.448, Punishment for House trespass, U/s.324, Punishment for voluntarily causing hurt by dangerous weapons or means, U/s.506, Punishment for Criminal intimidation, U/s.149, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of the common object.
2	Honourable Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 852/ 2020 Tadipatri Town Police Station	Under Investigation	U/s.147, Punishment for Rioting, U/s. 148, Punishment for Rioting armed with deadly weapon, U/s.448, Punishment for House trespass, U/s.506, Punishment for Criminal intimidation, U/s.149, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of the common object 3(1)(r), anyone who not being a member of a scheduled cast or scheduled tribe intentionally insults or intimidation with intent to humiliate a member of schedule cast or a schedule tribe in any place with in public view 3(1)(s) abuse any member of a schedule cast or schedule tribe by cast name in any place within public view
3	Court for the trail of MLA's and MP's Vijayawada	Cr.No. 94/2020 Tadipatri Town Police Station	CC.No.1546/ 2023 Pending Trail The entire case record is transferred to designated court for the trail of MLA's and MP's Vijayawada and yet to be numbered.	U/s 171-B Punishment for Bribery U/s 171-E Punishment for Bribery. Sec.343-A of A.P. Municipalities Act, 1965 Any gift, offer or promise by a candidate or his agent or by any other person with the consent of a candidate or his election agent of any gratification, to any person whomsoever, with the object directly or indirectly of inducing. U/s.211 Punishment for corrupt practices of A.P Panchayat Raj Act 1994.

వైసిపి అరాచకాలు భూస్థాపితం కావాలి : అమిలినేని

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

వైసిపి అరాచకాలు ఈ ఎన్నికలతోనే భూస్థాపితం కావాలని అందుకోసం ప్రజలు ఏకం కావాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు కోరారు. ఆయన బుధవారం బ్రహ్మసముద్రం మండలంలోని పోలేపల్లి, బైరసముద్రం, గొల్లలదొడ్డి, బొమ్మార్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు సురేంద్రబాబును గజమాలతో సత్కరించారు. మహిళలు హారతి పట్టి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా అంబికా లక్ష్మినారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్టీ అధినేత చంద్రబాబుకు బహుమానంగా ఇద్దామని తెలిపారు. ఈ నెల 13వ తేదీ పోలింగ్ రోజున ప్రతి ఓటరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వైసిపి దౌర్భాగ్య పాలనలో రైతులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, తదితర అన్ని వర్గా ప్రజలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గపు పాలనను అంతమొందించేందుకు ప్రతి పౌరుడు సమాయత్తం కావాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలమండ్ల శ్రీరాములు, నాయకులు తిమ్మప్ప, సుబాన్, రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



ఎద్దులబండిపై ప్రచారం చేస్తున్న అమిలినేని సురేంద్రబాబు

సంక్షేమ సారధి జగన్‌ను సిఎంను చేసుకుందాం : ఉషశ్రీ

ప్రజాశక్తి -సోమందేపల్లి

సంక్షేమ సారధి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెవి.ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఆమె బుధవారం పెనుకొండ నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఉమర్ ఫరూక్ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలోని 7వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె వార్డులో పర్యటించి వైసిపి నూతన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిందని, అవి కొనసాగాలంటే వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు జయశంకర్‌రెడ్డి, సునీల్, టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, తయూబ్, గణేష్, బోయ బాబు, శ్రీరాములు, శేషాద్రి, ఫరీద్, సద్దాం, యాసిన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివద్ధి :శ్రీచరణ్‌రెడ్డి

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి వైఎస్.జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని పెనకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ భర్త శ్రీచరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం పెనుకొండ మండలంలోని గుట్టూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్ర, సర్పంచి నాగరత్నమ్మ, ఎంపిపి గీతారామ్మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగులూరు బాబు, ఎంపిటిసి నిర్మల నారాయణస్వామి, దుర్గప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉషశ్రీచరణ్‌కు పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న వైసిపి శ్రేణులు



రఘువీరా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇతర పార్టీల నాయకులు

రఘువీరా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-మడకశిర

సార్వత్రిక ఎన్నికల సమయంలో బుధవారం మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో సిడబ్ల్యుసి మెంబర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి సమక్షంలో వైసిపి, టిడిపి నుంచి కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ పరిధిలోని బైరేపల్లి, చోళగిరి, సింగేపల్లి, మోపురుగుండు, తదితర గ్రామాల నుంచి వైసిపి, టిడిపి నాయ కులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రఘువీరా కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ గత పదేళ్లలో టిడిపి, వైసిపి ప్రభుత్వాల పానలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భావించి పార్టీలో చేరామని సుధాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించు కోవడానికి శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌడప్ప, నాయకులు జగన్నాథ్, కృష్ణమూర్తి, గుడిబండ సింగల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, ఎల్‌కె.నరసింహప్ప, బూదిపల్లె నాగభూషణం, కుళ్లాయప్ప, రవీంద్రప్ప, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సవితమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : సవితమ్మ

ప్రజాశక్తి-రొద్దం

వైసిపి పాలనలో రాష్ట్రంలో గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఆమె బుధవారం మండలంలోని సానిపల్లి నుంచి రోడ్ షో ప్రారంభంచి గొబ్బరంపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, చోలెమర్రి, నల్లూరు, కల్లుకుంట, చిన్నమంతూరు, దందేపల్లి, పి.కొత్తపల్లి, రొప్పాల, చెరుకూరు, లక్సానుపల్లి, తిమ్మాపురంలో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో జగన్ ఒక్క ఛాన్స్ అని అడగడంతో రాష్ట్ర ప్రజలు అతనికి అధికారం ఇచ్చారన్నారు. అదే అదనుగా చేసుకున్న జగన్ అండ్ కో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడంటూ మండిపడ్డారు. గ్రామాలను పూర్తిస్థాయిలో విస్మరించారన్నారు. నల్లూరు గ్రామానికి చెందిన 20 వైసిపి కుటుంబాలు, కల్లుకుంట గ్రామానికి చెందిన 3 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరగా వారికి సవితమ్మ టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో నారాయణప్ప, ఓబుళనరసింహప్ప, ఆదినారా యణ, ఓబులేశప్ప, అంజనప్ప, సుబ్బరాయప్ప, తలారి క్రిష్టప్ప, చంద్రప్ప, నంజుండప్ప, సన్న ఓబయ్య, కృష్ణప్ప, కెఎస్ రమేష్, సిద్ధప్ప, గంగాధరప్ప, జయనరసింహ, శ్రీధర్, సి.గోవిందప్ప, పిసి అంజనప్ప, తదితర కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, మాధవనాయుడు, చిన్నప్పయ్య, చంద్రమౌళి, జివిపి నాయుడు, ఆంజనేయులు, నారాయణ, నరసింహులు, పాల్గొన్నారు.

టిడిపిని గెలిపిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

ప్రజాశక్తి-మడకశిర

సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే మడకశిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హామీ ఇచ్చారు. వారు బుధవారం పట్టణంలోని చీపులేటి, పాత ఎస్సీ కాలనీ, మారుతీనగర్, తేరువీధి, తలారినగర్, మెట్టుబండ పాల్యం, అక్కంపల్లి, గొల్లహట్టి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుందని, పిల్లల భవిష్యత్తు కూడా బాగుపడుతుందని తెలిపారు. వజ్రపాళ్యంలో గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో, నాయకులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో శ్రీనివాసమూర్తి, మనోహర్, ఓబులేష్, మాధవరాజు, భక్తర్, కౌన్సిలర్లు ఉమాశంకర్, శ్రీనివాసులు, హనుమంతు, శ్రీనివాసులు, నాయకులు పుల్లయ్య చౌదరి, టిడిపి, బిజెపి, జనసేనపార్టీల నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాలల్గొన్న ఎంఎస్ రాజు, గుండుమల

వైసిపి ఎంపి అభ్యర్థి శంకరనారాయణ విస్తృత ప్రచారం

అనంతపురం : తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలం గోపురాజుపల్లి, మొలకతాళ్ళ, చిత్రచేడు, రాంపురం, రామరాజుపల్లి, చిట్టూరు, గంజికుంటపల్లి, నాగలాపురం, కొట్టాలపల్లి, వీరన్నపల్లి, కొండూరు గ్రామాల్లో వైసిపి ఎంపి అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కోటకొండ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ పామిడి వీరాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న శంకరనారాయణ

'నవరత్నాల'తో సంక్షేమ విప్లవం : హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి : సిఎం జగన్ నవరత్నాల పథకాలతో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ విప్లవాన్ని తీసుకొచ్చారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాడిపత్రిలోని 14వ వార్డు చేనేత కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ చేనేతలకు అండగా నిలిచారన్నారు. కావున మరోమారు తప్పనిసరిగా జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవడానికి తమవంతు కృషి చేస్తామని చేనేతలు హామీ ఇచ్చారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఐదేళ్లుగా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పిన కేతిరెడ్డి పెద్దారెడ్డిని మరోమారు గెలిపించాలని కోరారు.


చేనేతల సమస్యలను తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పథకాలు కొనసాగాలంటే జగనే సిఎం కావాలి : తోపుదుర్తి


ఫ్యాన్ గుర్తు చూపుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు : ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే సిఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడ్డుపల్లి, తలుపూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి జనం భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే చేరవేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కావున ఆయా పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించి జగన్‌ను సిఎం చేసేందుకు సహకరించాలని కోరారు.

కాగా రాప్తాడు మండల కేంద్రంతోపాటు గంగలకుంట, అయ్యవారిపల్లి, రామినేపల్లి గ్రామాల్లో తోపుదుర్తి నయనతారెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టం విలువ తెలిసిన కూలీలకే ప్రభుత్వ విలువ తెలుస్తుందన్నారు. వాలంటీర్ల ద్వారా మీ ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి-గుత్తి

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని చెర్లోపల్లి కాలనీలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే అర్హులందరికీ సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తామన్నారు. కావున రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ టిడిపి మండల కన్వీనర్ బర్దివలి, నాయకులు దిల్కాశీనా, బోయ వేణుగోపాల్, టి.సురేష్‌బాబు, శ్రీకాంత్‌చౌదరి, మోడే శ్రీనివాసయాదవ్, వీరేష్, కరిడికొండ సూరి, రంగస్వామి, కె.గోవిందు, నారాయణ, వడ్డే రామాంజి, శివ, అనిల్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ జిలాన్, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

పామిడి : పామిడి మండలం కొత్తపల్లిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌కు మద్దతుగా ఆయన తనయుడు ఈశ్వర్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

హత్యకేసు నిందితుడు టిడిపి అభ్యర్థి

అనంత వెంకటరామిరెడ్డి-హోరెత్తిన వైసిపి ప్రచారం-కీలుగుర్రాలతో కోలాహలం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి హత్యకేసులో నిందితుడని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని 23వ డివిజన్‌లో వైసిపి ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డికి గజమాలలు, కీలుగుర్రాలతో స్వాగతం పలికారు. మరోవైపు ఎద్దుల బండిపై అనంత నిలబడి ఫ్యాన్ గుర్తును చూపిస్తూ ముందుకు సాగారు. అంతేగాకుండా వైసిపి అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ టిడిపి అనంతపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుపాటి ప్రసాద్ వ్యక్తి హత్యకేసులో నిందితుడని ఆరోపించారు. ప్రశాంతతకు మారుపేరైన అనంతపురంలో టిడిపి నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే రూరల్ పంచాయతీలో నగేష్‌ను హత్య చేయడానికి ప్రయత్నించారన్నారు. కళ్లల్లో కారం చల్లి మారణాయుధాలతో దాడి చేయడం బాధాకరమన్నారు. జగన్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక టిడిపి నాయకులు భయపడుతున్నారన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్, డీఐజీ, కలెక్టర్, ఎస్పీలను కోరారు. కాగా ఈ ఎన్నికలు జగన్ విశ్వసనీయతకు, చంద్రబాబు మోసానికి మధ్య జరుగుతున్నాయన్నారు. 2014లో ఇదే చంద్రబాబు, బిజెపి, జనసేన కలిసి హామీలు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా మోసం చేశారన్నారు. అదే వైసిపి అధినేత జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక 99 శాతం అమలు చేశారన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలన్నింటికి కూడా అమలు చేస్తారన్నారు. ముఖ్యంగా అమ్మఒడి పథకాన్ని రూ.17వేలు, రైతు భరోసాను రూ.16 వేలకు పెంచారన్నారు. అలాగే నవరత్నాలన్నీ మెరుగైన రీతిలో ఇంటింటికీ అందజేస్తామన్నారు. కాగా అనంతపురంలో క్యాన్సర్ కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. కూటమి మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో కూటమి నాయకుల మాటలు నమ్మకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.


ఎద్దుల బండిపై ప్రచారం చేస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

కూటమి మేనిఫెస్టోతో వైసిపి నాయకులు డీలా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో విడుదలతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో సంబరాలు మిన్నంటాయి. బుధవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే విశేషంగా ప్రజల ఆదరణ లభిస్తోందని, ఇప్పుడు విడుదల చేసిన పూర్తిస్థాయి మేనిఫెస్టో, సమగ్రంగా, సంపూర్ణంగా ఉందన్నారు. జగన్ నవరత్నాలు అని చెప్పి మోసం చేశారన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడి యాదవ్ మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాంటి ప్రభుత్వం మరోసారి రాకూడదన్న భావనలో ఉన్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీలో సుపరిపాలన అందిస్తామన్నారు.

దగ్గుపాటి ప్రసాద్


3వ పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు

ఓటమి భయంతో వైసిపీ మార్క్ రాజకీయాలు

ఎన్నికల్లో ఓటమి భయంతో వైసిపీ తమదైన రాజకీయాలకు తెర లేపిందని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టిడిపి నేత జయరాం నాయుడు అరెస్టును నిరసిస్తూ 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని, ఒక ఘటనను ఆధారంగా చేసుకుని అక్రమ అరెస్టులకు తెర లేపారని విమర్శించారు. మంగళవారం వైసీపీ నేత నగేష్‌పై దాడి జరిగింది. ఈ కేసులో మొత్తం 15 మంది టిడిపి నాయకులపై కేసులను నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో ఏమాత్రం సంబంధం లేని టిడిపి నేత జయరాం నాయుడుని అరెస్టు చేయడం అన్యాయంగా ఉందన్నారు. అర్ధరాత్రి జయరాం నాయుడుని అరెస్టు చేసి రాత్రంతా స్టేషన్‌ల చుట్టూ తిప్పారని తెలిపారు. ఏ స్టేషన్ కి తీసుకెళ్తున్నారో కనీసం సమాచారం ఇవ్వకుండా వేధించారు. విషయం తెలుసుకున్న దగ్గుబాటి ప్రసాద్ టిడిపి శ్రేణులతో కలిసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లారు. అక్కడ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. జయరాం నాయుడుని ఎక్కడ ఉంచారు చెప్పాలని డిమాండ్ చేశారు. చివరకు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో జయరాం నాయుడుని ఉంచారని సమాచారం అందుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. స్టేషన్ ఎదుట బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యకర్తలు నాయకులు భారీ స్థాయిలో తరలిరావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆందోళనలో జయరాం నాయుడు సతీమణి హరిత కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై వన్‌టౌన్, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ల వద్ద ఆందోళనలు చేసిన అనంతరం ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు.

పేదల ప్రభుత్వం కావాలంటే జగనే రావాలి

ప్రజాశక్తి-బెలుగుప్ప

పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని వైసిపి అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తగ్గుపర్తి, శీర్పి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రజలను మోసం చేయడం, ఉపన్యాసాలతో మాయమాటలు చెప్పడంలో చంద్రబాబుకు వెన్నుతో పెట్టిన విద్య అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. దివంగత సిఎం రాజశేఖర్‌రెడ్డి కృషితో శ్రీశైలం నుంచి కృష్ణాజిల్లాలను జీడిపల్లి రిజర్వాయర్‌కు తెచ్చారని గుర్తు చేశారు. జీడిపల్లి రిజర్వాయర్ నుండి శీర్పి, బెలుగుప్ప చెరువులకు నిరందించి అన్నివిధాలా రైతులు ఆదుకున్నామన్నారు. అయితే టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ ప్రజలను మోసం చేసేందుకు ఉచిత ఉపన్యాసలిస్తున్నాడని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాగా టిడిపి నుంచి పలువురు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎర్రిస్వామి, గుజ్జుల ఆదెప్ప, విజయ్, పోతప్ప, తిక్క ఎర్రిస్వామి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహులు, నాయకులు పెద్దన్న, వీరన్న, మచ్చన్న, త్రిలోకనాథరెడ్డి, రామాంజనేయులు, పుష్పావతి, గోపాల్, నరేంద్ర, చిన్నయ్యస్వామి, పి.నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, రామిరెడ్డి, రవినేపల్లి రమేష్, అనిల్, బోయ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

వై.విశ్వేశ్వరరెడ్డి


ప్రచారంలో పాల్గొన్న వై.విశ్వేశ్వరరెడ్డి